GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 188 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం - ఫిబ్రవరి 22-2024 | పేజీలు : 2

## గద్వాలలో షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధం

- భారీగా ఆస్తి నష్టం



**టీ మీడియా, పిబ్రవరి 21, జోగులాంబ గద్వాల :** విద్యుత్ షాట్ సర్క్యూట్ తో వస్త్ర దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన బుధవారం గద్వాల పట్టణ పరిధిలోని చిన్న అగ్రహారం వద్ద చోటు చేసుకుంది. రూ.30 లక్షల వరకు సరుకులు మొత్తం కాలిబూడిదయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బట్టల షాప్ యజమాని చంద్రబాబుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ఎంపీపీ విజయ్, వెంటనే జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, కౌన్సిలర్ శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్, రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**టీ మీడియా, పిబ్రవరి 21, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదు. ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకొస్తారని కేంద్రమంతి కిషన్ రెడ్డి అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై చేతులెత్తేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అయ్యేది కాదు, పొయ్యేది కాదు అన్నట్లుగా ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీలను అమలు చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం ఉద్యమిస్తామని చెప్పారు.

## వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ మంత్రి

- ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్
- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం చీమనగుంటపల్లి పడమటి తాండకి సంబంధించిన బద్రు నాయక్ కూతురు వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . నూతన వధూవరులను ఆశీర్వ దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ రోహిత్ పాల్గొన్నారు.

## వారం రోజుల్లోనే....

# రూ.500కు గ్యాస్ సిలిండర్



## త్వరలోనే 200 యూనిట్ల ఉచిత కరెంట్



- లోక్ సభ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి
- కొడంగల్ బహిరంగ సభలోసీఎం రేవంత్ రెడ్డి
- రూ.4,369 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన

**టీ మీడియా, పిబ్రవరి 21, కొడంగల్:** వారం రోజుల్లోనే రూ.500కు గ్యాస్ సింలిండర్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేసే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు..200 యూనిట్ల ఉచిత కరెంట్ త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనే రైతు రుణమాఫీ కూడా చెపడాతామని తెలిపారు. రైతుభరోసాను పది రోజుల్లో అర్హులందరికి వేస్తామని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. వేల కోట్లు రూపాయలు కాంట్రక్టర్ల దగ్గర నుంచి కమిషన్లుగా తీసుకున్నారని చెప్పారు. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఎక్కడి నుంచో వలస వచ్చిన కేసీఆర్ ను ఎంపీ చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లు సీఎంగా ఉన్నా పాలమూరు ప్రాంతానికి కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ క్షమాపణ చెప్పిన తర్వాతే మళ్లీ ఈ గడ్డపై అడుగు పెట్టాలన్నారు సీఎం రేవంత్. పాలమూరు ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్ కు సిగ్గు రాలేదన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాకే తెలంగాణకు ఎక్కువ నష్టం జరిగిందన్నారు.

### మహబూబ్‌నగర్ లోక్ సభ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి

పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ తొలి లోక్‌సభ అభ్యర్థిని ప్రకటించింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌కు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కోస్గి సభలో పాల్గొన్న సీఎం తొలి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు.

### మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తా

మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తామని కోస్గి సభలో రేవంత్ రెడ్డి తెలిపారు. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటలు కొనుగోళ్లు చేస్తామని స్పష్టం చేశారు.కుటుంబం ఆర్థికంగా బాగుపడాలంటే నగదు ఆడబిడ్డల చేతుల్లోనే ఉండాలి అని తెలిపారు. మగవారికి ఇస్తే సాయంత్రం బెల్ట్ షాపుల్లో ఖర్చు పెడతారు అని అన్నారు. భవిష్యత్తులో సున్నా వడ్డీ విధానాన్ని అమలు చేస్తాం. మిమ్మల్ని లక్షాధికారి కాదు.. కోటీశ్వరుల్ని చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కొడంగల్ లో పర్యటించిన రేవంత్ రెడ్డి. కోస్గిలో రూ.4,369 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేపట్టారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు . అలాగే మెడికల్, నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు,దామోదర రాజనర్సింహ, స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## భారీ ఉద్యమానికి బీఆర్ఎస్

# సన్నాహాలు..


## నీటి పోరు పేరుతో త్వరలో ప్రజాల్లోకి




**టీ మీడియా, పిబ్రవరి 21, హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ యాక్టివ్ అవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో నీళ్లనే ప్రచారాస్త్రంగా మలుచుకునేందుకు వ్యూహం రచిస్తోంది. ఈ క్రమంలోనే రాజకీయంగా కొత్త పంచాయితీ ముందుకేసుకుంది. నీళ్లతో నిప్పులు రాజేయడానికి మళ్లీ పోరు బాట పట్టనుంది గులాబీ పార్టీ. త్వరలో నీటి పోరు యాత్ర చేసేందుకు రెడీ అయింది. దక్షిణ తెలంగాణలోని నాగార్జున సాగర్, ఉత్తర తెలంగాణలోని కాళేశ్వరం నుంచి నీటి పోరు యాత్ర ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు బీఆర్ఎస్ పెద్దలు ప్లాన్ చేశారు.ఇటీవలే కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడంపై నల్గొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభ సక్సెస్‌తో? జోష్‌లో? ఉన్న బీఆర్ఎస్ ఇదే ఊపులో నీటి పోరు యాత్ర చేసి తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కారు పార్టీ డిసైడైనట్లు కనిపిస్తోంది. తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఎన్నికల వేళ మరోసారి ప్రజలకు గుర్తుచేసేందుకే ఈ యాత్ర అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇదిలావుంటే, స్వతంత్ర్య భారతవనీలో కనువినీ ఎరుగని జలదోపిడి. నీటి పేరుతో నోట్ల కట్టలను వెనకేసుకున్నారంటూ ఇటీవల శాసనసభ సాక్షిగా ప్రస్తుత ప్రభుత్వం. గత ప్రభుత్వంపై విరుచుకుపడింది. అసలే మేడిగడ్డ పేకమైడైందని.. సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లు కూడా డేంజర్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మరి తాతలనాటి ప్రాజెక్టులు తాపీగా నిలబడ్డా.. ఇప్పటి ప్రాజెక్టులెందుకు కుంగిపోతున్నాయి. ఈ కుంగుబాటుకు కారణం మీరంటే మీరంటూ అసెంబ్లీలో అధికార విపక్షాల మధ్యవాదోపవాదాలు తారాస్థాయిలో జరిగాయి. ఇంతకూ ప్రాజెక్టుల పంచాయితీలో ఎవరి వాదనలో వాస్తవముంది..?నీటి వాటాలపై ఏపీ, తెలంగాణ మధ్య యుద్ధం ఎప్పటి నుంచో జరుగుతున్న ముచ్చట. లేటెస్ట్‌గా తెలంగాణలోనే అధికార, విపక్షాల మధ్య వార్ మొదలైంది. తప్పు నీదంటే నీదంటే ఇరు వర్గాలు వాదించుకుంటున్నాయి. అదే సమయంలో తమపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతోంది ఏపీ. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల విషయంలో అన్యాయం జరిగింది. ఆ అన్యాయానికి బీఆర్ఎస్సే కారణం అని కాంగ్రెస్ అరోపిస్తోంది. అయితే కాంగ్రెస్ వల్లే రాష్ట్రానికి నష్టం జరుగుతోందని ఆరోపిస్తోంది గులాబీ పార్టీ. ఇదే అంశంపై అటు అసెంబ్లీలో.. ఇటు మేడిగడ్డ గట్టు మీద నుంచి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది అధికార పార్టీ. ఇక నల్గొండ వేదికగా కాంగ్రెస్ పార్టీపై గర్జించారు మాజీ సీఎం కేసీఆర్.మొత్తంగా అటు కేఆర్ఎంబీ, ఇటు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో రాజకీయం భగ్గుమంటోంది. ఈ వివాదం ఎంతవరకూ వెళ్తుందో.. ఎక్కడ ఎండ్ కార్డ్ పడుతుందో చూడాలి మరి.

## ఆంధ్ర ప్రదేశ్‌లో...రాజకీయ వేడి

### -వైసీపీ , టీడీపీ మధ్య హంద్రీనీవా మాట యుద్ధం



**టీ మీడియా, పిబ్రవరి 21, అమరావతి :** హంద్రీనీవా నీటి చుట్టూ వైసీపీ - టీడీపీ మధ్య నడుస్తున్న రాజకీయం రంజుగా మారింది. హంద్రీనీవా ద్వారా కుప్పం బ్రాంచ్ కెనాల్ నీళ్లు తెచ్చిందీ మేమేనంటూ వైసీపీ, నిధులు కేటాయించింది 90 శాతం పనులు పూర్తి చేసింది చంద్రబాబు హయంలోనేనని టీడీపీ. ఇలా రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం రాజుకుంది. పులివెందులకు నీళ్లు ఇచ్చింది తానేనంటూ చంద్రబాబు పదే పదే చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటర్ ఎటాక్ ఇస్తున్న వైసీపీ కుప్పంకు నీళ్లు తెరపైకి తీసుకొచ్చింది. దీంతో నీళ్ళ లొల్లి కాస్తా.. పొలిటికల్ హీట్ ను పెంచింది.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇలాకా లో ఇప్పుడు హంద్రీనీవా ఇషఉ్య హాట్ టాపిక్ అయ్యింది. ఫిబ్రవరి 26న సీఎం వైఎస్ జగన్ కుప్పం పర్యటన కాక రేపుతోంది. కృష్ణా జలాలను పులివెందులకు తెచ్చింది తానేనని చంద్రబాబు, కుప్పంకు నీళ్లు ఇచ్చింది తమ ప్రభుత్వమేనని వైసీపీ చెప్పు కుంటుండటం ఇప్పుడు పొలిటికల్ చర్చకు దారితీసింది. పులివెందులకు నీళ్లు ఇచ్చింది తానేనని చెబుతున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు వైసీపీ సర్కార్ కూడా గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. 14 ఏళ్ళు సీఎంగా చంద్రబాబు కుప్పంకు నీళ్లు కూడా అందించలేక పోయారంటున్నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. చిత్తూరు జిల్లాకు చేసిందేమీ లేదంటోంది. హంద్రీనీవా నీటిని సీఎం వైఎస్ జగన్ పూజ చేసి కుప్పం ప్రజలకు అందిస్తారని మంత్రి పెద్దిరెడ్డి అంటున్నారు.కుప్పంకు నీళ్లు అందించాలన్న దృఢ సంకల్పంతో సీఎం జగన్ ఉన్నారంటున్నారు. ఫిబ్రవరి 26 న సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా పూజలు చేయించి హంద్రీనీవా నీటిని కుప్పం ని యో జ క వ ర్గా ని కి అందిస్తామంటున్నారు మంత్రి పెద్దిరెడ్డి. అయితే తెలుగుదేశం పార్టీ వాదన మరోలా ఉంది. పులివెందులకు కృష్ణా జిల్లాలోని గండి కోట ద్వారా అందించిన ఘనత తమదేనంటున్నారు టీడీపీ నేతలు. కుప్పంకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చిన క్రెడిట్ వైసీపీది మాత్రం కాదంటోంది.ఒక టీఎంసీ కెపాసిటీ తో హంద్రీనీవా నీటిని కుప్పం బ్రాంచ్ కెనాల్ కు తరలించాలని సంకల్పించింది మేమే అంటోంది టిడిపి. కృష్ణా జలాలను తీసుకుని రావాలనుకున్న చంద్రబాబు రూ. 613 కోట్లు కేటాయించి 2014-19 మధ్య కాలంలో పనులు చేపట్టారని టీడీపీ నేతలు అంటున్నారు. రూ. 520 కోట్లు ఖర్చు చేసి 87శాతం పనులు కూడా పూర్తి చేశారంటున్నారు. పైగా కోర్టులకు వెళ్లి కెనాల్ పనులు నిలిచి పోయేలా చేసింది వైసీపీ నేతలేనని ఆరోపిస్తోంది. మిగిలిపోయిన 13 శాతం పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు వైసీపీ సర్కార్‌కు నాలుగేళ్ల పది నెలలు కాలం పట్టిందని విమర్శిస్తున్నారు టీడీపీ నేతలు. పూర్తి చేసిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని హంద్రీనీవాకు పూర్తి స్థాయిలో నీళ్లు రాకపోవడంతో ఇప్పటికే సీఎం పర్యటనలు మూడుసార్లు వాయిదా వేసుకున్న వైసీపీ నేతలు ఇకనైనా మోసపూరిత మాటలు మాను కోవాలంటున్నారు టీడీపీ ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్. పులివెందులకు చంద్రబాబు హయంలోనే నీళ్లు అందించారని గంటాపథంగా చెబుతున్నారు.

## జాతరలో ఆరోగ్యశాఖ అలర్ట్

- -భక్తుల కోసం కీలక సూచనలు
- -వండిన ఆహారం చాలా ఫ్రెష్ గా ఉండేలా జాగ్రత్తలు
- -భక్తులు అన్నివేళలా మాస్కులు ధరించాలి



**టీ మీడియా, ఫిబ్రవరి 21, మేడారం :** అసియాలోనే అతిపెద్ద ఉత్సవ వేడుక. ఆ జాతర కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తుంటారు. ఆదివాసీ కుంభమేళాను సందర్శించే భక్తుల కోసం తెలంగాణ ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ బి.రవీందర్ నాయక్ మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజారోగ్య సన్నద్ధతలో భాగంగా మేడారం పరిసర ప్రాంతాల్లో 150 మంది వైద్యులతో 72 వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలతో పాటు అవాంఛనీయ సంఘటనలు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని, భక్తులకు చేయాల్సినవి, చేయకూడనివి కూడా జారీ చేశామని తెలిపారు.జాతర సమయంలో వాతావరణం వేడి, ఉక్కపోత ఉంటుందని భక్తులు పుష్కలంగా జ్యూస్ లాంటివి తాగాలని వైద్యులు సూచించారు. 'హైడ్రేటెడ్ గా ఉండటం చాలా ముఖ్యం. దాహంగా అనిపించకపోయినా పళ్ల రసాలు లాంటివి తీసుకోవాలి. సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. సబ్బు, నీటితో తరచుగా చేతులు కడుక్కోవడం, ముఖ్యంగా దగ్గినా, తుమ్మినా తర్వాత, మరుగుదొడ్లను ఉపయోగించిన తర్వాత, ఆహారం తీసుకునేముందు, జంతువులను తాకిన తర్వాత వ్యక్తిగత శుభ్రత పాటించాలి. అంతేకాదు.. క్లోరినేటెడ్ నీటిని మాత్రమే తాగాలి అనే తెలిపారు.భక్తులు అన్నివేళలా మాస్కులు ధరించాలని, వండిన ఆహారం చాలా ఫ్రెష్ గా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 'తినడానికి ముందు అన్ని పండ్లు, కూరగాయలను జాగ్రత్తగా కడగాలి. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ముక్కు కారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఒళ్లు నొప్పులు, తలనొప్పి, విరేచనాలు, కడుపునొప్పి వంటి లాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఉంటే వైద్య సహాయం తీసుకోవాలని సూచిస్తున్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి రిపోర్ట్ చేయండి. 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించండి. ఎటువంటి ఆలస్యం చేయకుండా ఆరోగ్య సేవలను పొందాలి. భక్తులు మద్యం, ఇతర మాదకద్రవ్యాలు తీసుకోవద్దు. వీధి ఆహారం, పండ్లు, కూరగాయలు తినొద్దని సూచించారు. మాంసం ఉత్పత్తులను తినడం మానుకోవాలని తెలిపారు.

## జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం

### వనపర్తి అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి

- జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ




**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :** రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగగా వనపర్తికి కొత్త అడిషనల్ ఎస్పీ సాయిధ రిజర్వ్ పోలీస్ అధికారిగా ఎస్ .వీరారెడ్డి బదిలీపై హైదరాబాద్ ఇంటెలిజెన్సీ (ఐ ఎస్ డబ్ల్యూ )నుండి వనపర్తి కి అడిషనల్ ఎస్పీగా ఏఆర్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి కి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి కలిశారు. అనంతరం వనపర్తి ఏఆర్ అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నూతనంగా వచ్చిన అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ వీరారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో శాంతి భద్రతలు కాపాడేందుకు పూర్తి స్థాయిలో పని చేస్తానని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

### సమ్మక్క, సారక్కల నామస్మరణతో..
# తెలంగాణ ఆధ్యాత్మిక వాతావరణం

**- మంత్రి కొండా సురేఖ**



**టీ మీడియా, పిబ్రవరి 21, హైదరాబాద్ :** మేడారం జాతరను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర ఆదివాసీ ఆత్మగౌరవానికి, తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతిక అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క, సారక్కల నామస్మరణతో నేడు యావత్ తెలంగాణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారక్కలు వీరోచిత పోరాటం చేసి, వీరమరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదా జీవించే ఉన్నారన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క, సారక్కలే స్ఫూర్తి ప్రదాతలు అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క, సారక్కల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ గొప్ప సంకల్ప బలంతో పోరాటం చేసి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. మేడారం మహా జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా నిలవడం తెలంగాణ ఖ్యాతిని, జాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందని మంత్రి పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటూ, గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శించుకొని, క్షేమంగా ఇళ్ళకు చేరుకోవాలని ప్రజలకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

## సమ్మక్క, సారలమ్మ పరాక్రమం గుర్తు చేసుకుందాం

**-ప్రధాని మోదీ శుభాకాంక్షలు**



**టీ మీడియా, ఫిబ్రవరి 21, ఢిల్లీ :** నాలుగు రోజుల పాటు మేడారం జాతర జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు.

ఆసియాలో అతి పెద్ద గిరిజన మేడారం జాతర. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ జాతరలో అసలుసిసలు ఘట్టం నేటి నుంచే మొదలుకానుంది. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రధాన ఘట్టాలకు ఇవాళే అంకురార్పణ చేయనున్నారు. సాయంత్రం వనదేవత సారలమ్మ గద్దెపైకి చేరుకోనుంది. సారలమ్మ తో పాటు గోవిందరోజు, పగిడిద్దరాజులు వనాన్ని వీడి మేడారం గద్దెవద్దకు చేరుకోనున్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజు ప్రతిరూపాలతో ఆదివాసీ పూజారులు కాలినడకన వాగులు వంకలు దాటుకుంటూ సాయంత్రానికి మేడారం చేరుకుంటారు. నాలుగు రోజుల పాటు మేడారం జాతర జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటైన మేడారం జాతర మన సాంస్కృతిక వారస్వతానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే చైతన్యవంతమైన వ్యక్తీకరణ అని చెప్పారు. అంతేకాదు ఈ సమ్మక్క సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవ వేళ భక్తులకు శుభాకాంక్షలని అన్నారు. ఈ జాతర భక్తి సంప్రదాయం. సమాజ స్ఫూర్తికి గొప్ప కలయిక అని చెప్పారు నరేంద్ర మోడీ. మనం వనదేవతలైన సమ్మక్క సారలక్కలకు ప్రణమిద్దాం అని ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తుచేసుకుందామని పిలుపునిచ్చారు.

## ఆటో రిక్షాను ఢీ కొట్టిన ట్రక్కు

**- తొమ్మిది మంది మృతి**



**టీ మీడియా, పిబ్రవరి 21, బీహార్ :** బీహర్ లో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటో రిక్షాను ఓ ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహర్‌లోని లఖిసరాయ్ జిల్లాలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లఖిసరాయ్ వైపు వెళ్తున్న ఆటోను అతివేగంగా వస్తున్న ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. ఆ సమయంలో ఆటోలో 14 మంది ఉండగా.. తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పాట్నాలోని సదర్ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఏపీలో డీఎస్సీ దరఖాస్తుల గడువు పెంపు

**టీ మీడియా, పిబ్రవరి 21, అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియమకాల కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షల దరఖాస్తుల గడువును ప్రభుత్వం మరో మూడురోజుల పాటు పొడిగించింది. ఈనెల 22 వరకు చివరి తేదీగా నిర్ణయించగా దానిని 25వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . ఈనెల 12న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా ఫిబ్రవరి 22 చివరి తేదీగా నిర్ణయించింది. సెంకడరీ గ్రేడ్ టీచర్స్ ( ఎస్‌జీటీ), స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), ట్రేయిన్డ్ గ్యాడ్యుయేట్ టీచర్, పోస్టు గ్యాడ్యుయేట్ టీచర(పీజీటీ), ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అన్ని కేటగిరిలో కలిపి మొత్తం 6100 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. మార్చి 5వ తేదీన హల్‌టికెట్ల జారీ, మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు పరీక్షల నిర్వహణ, మార్చి 31న ఆన్సర్ కీ రిలీజ్, ఏప్రిల్ 2న ఫైనల్ కీ రిలీజ్, ఏప్రిల్ 7న చివరి ఫలితాలను విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

### విప్పు లక్ష్మణ్ కుమార్ కోలుకోవాలని దుర్గ మాత ఆలయంలో పూజలు

**- నిర్వహించిన మాదిగ సంఘం అధ్యక్షులు**




**టీ మీడియా, పిబ్రవరి 21, ఎండపల్లి :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తొందరగా కోలుకోవాలని దుర్గ మాత గుడిలో మాదిగ కాలనికి చెందిన మహిళలు యువకులు సంఘ నాయకులు, నూట ఒక్కటి కొబ్బరికాయలు అమ్మవారికి సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాదిగ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల కోలుకోవాలని ఆయన సేవలు ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు సేవలు కొనసాగించాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మండల అంబేద్కర్ యువజన సంఘం మాదిగ సోదరీ సోదరీమణులు మంతెన మహేష్ వార్డ్ మెంబర్ మంతెన మైసయ్య, దొనకొండ శంకర్ కుల ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ మంతెన రాజు మంతెన లక్ష్మణ్ ధర్మపురి అంబేద్కర్ ఇంచార్జ్ మంతెన లక్ష్మణ్ సుతారి సంగం ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి చెన్న సత్తయ్య మంతెన చంద్రయ్య గౌరవాధ్యక్షులు దీకొండ రాజేశం గౌరవాధ్యక్షులు మంతెన మల్లయ్య చిన్న బుచ్చయ్య మల్లేష్ సుగుణ సంధ్య శోభ జయ అంజలి మంజుల కిట్టమ్మ నర్సమ్మ కనకమ్మ అనిత యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్కేవన్ ఏ గని వద్ద కొలువుతీరిన గిరిజన వనదేవత

**- పోలీస్ సిబ్బంది నడుమ సారలమ్మను గద్దెల మీదకు చేర్చిన అధికారులు**





**టీ మీడియా, ఫిబ్రవరి 21, రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ లో బుధవారం సాయంకాలం కోయ పూజారుల చేతుల మీదిగా పూజలు నిర్వహించి వనం నుండి జనంలోకి సారలమ్మ కు పోలీస్ సిబ్బంది నడుమ,డప్పు చప్పులతో, బాణ సంచాలతో, డీజే పాటలతో ఘనంగా స్వాగతం పలుకుతూ శివసత్తుల పూనకాలతో కోయపూజారులు,సింగరేణి అధికారులు,భక్తులందరూ కలిసి కోలాహలంతో,అంగరంగ వైభవంగా సారలమ్మను గద్దెల మీదికి తీసుకురావడం జరిగింది. భక్తులందరూ ముడుపులు,ఎత్తు బంగారం( బెల్లం ) ,ఒడిబియ్యం, చీర,సారే లను అమ్మవారికి సమర్పించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. పిల్ల పాపలను, గొడ్డు గోదలను అందరినీ చల్లగా చూడమని అమ్మవారిని దర్శించుకుని వేడుకున్నారు. మేడారం జాతరను తలపించే విధంగా ఆర్కే వన్ ఏ గని వద్ద సమ్మక్క ,సారక్క జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులందరూ వచ్చి అమ్మవార్లను ను దర్శించుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరుతుంది. ఈ కార్యక్రమంలో మందమర్రి జీఎం మనోహర్, ఆర్కే వన్ ఏ మేనేజర్, క్యాతనపల్లి చైర్మన్ జంగం కళ, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏఐటియుసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉద్యోగాలకు నోటిఫికేషన్..

**- 1000 మంది వారసులకు..**



**టీ మీడియా, పిబ్రవరి 21, హైదరాబాద్ :** సింగరేణి కాలరీస్‌లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్‌ను ఆదేశించారు. సింగరేణిలో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు.సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్లను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## నల్లటి పేపర్లు లిక్విడ్ లో ముంచితే..

**-30లక్షలకు 3 కోట్లు, షాకిచ్చిన పోలీసులు**



**టీ మీడియా, పిబ్రవరి 21, విశాఖ:**లో నకిలీ కరెన్సీ కలకలం రేపింది. బ్లాక్ పేపర్ నకిలీ కరెన్సీ చేతులు మారుతున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో రంగంలోకి దిగారు పోలీసులు. ఎన్ఏడి సమీపంలో డెకాయ్ ఆపరేషన్ చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వాళ్ళ నుంచి మూడు కోట్ల భారీగా నకిలీ కరెన్సీ పేపర్స్ స్వాధీనం చేసుకున్నారు.విశాఖ సిటీ పోలీస్ సబ్ డివిజన్ -2 డీసీపీ మేకా సత్తిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ కాకాని నగర్ కు చెందిన భాస్కర రాజుకు అన్నవరం కి చెందిన గన్ని రాజు అనే వ్యక్తి తో పరిచయం ఏర్పడింది. బ్లాక్ కలర్ లో ఉన్న ఫేక్ కరెన్సీ నోట్లు లిక్విడ్ లో ముంచి తీస్తే ఒరిజినల్ నోట్లు గా మారుతాయని నమ్మించాడు గనిరాజు. గనిరాజు దగ్గరకు వెళ్లిన భాస్కర రాజుకు రెండు బ్లాక్ నోట్లు లిక్విడ్ లో ముంచి క్లిన్ చేసి వాటిని షాపులో మార్చాడు. చెల్లుబాటు కావడంతో గన్నిరాజు ట్రాపులో భాస్కర రాజు పడ్డాడని అన్నారు డీసీపీ సత్తిబాబు.

**30లక్షలకు మూడు కోట్లు..!**

తన దగ్గర ఇటువంటి కరెన్సీ ఇంకా ఉందని గన్నిరాజు చెప్పడంతో కరెన్సీ రెడీ చెయ్యాలని సూచించాడు భాస్కరరాజు. మూడు కోట్ల విలువ చేసే బ్లాక్ నోట్లకు 30 లక్షల అసలు నోట్లు ఇవ్వాలని గన్నిరాజు చెప్పడంతో డీల్ కుదుర్చుకున్నారు ఇద్దరు. డీల్ ప్రకారం 30లక్షల అసలు కరెన్సీ ఇచ్చి 3కోట్ల విలువైనవిగా చెప్పి మూడు బ్యాగుల్లో బ్లాక్ పేపర్ కరెన్సీ అప్పగించ్చాడు గన్నిరాజు. అయితే.. ఆ బ్లాక్ పేపర్ కరెన్సీ తీసుకుని.. వెస్ట్ గోదావరి కి చెందిన మద్దాల శ్రీనివాసరావుతో కలిసి కారులో విశాఖ బయలుదేరాడు భాస్కర రాజు. పోలీసులకు సమాచారం అందడంతో రంగంలోకి దిగిన డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. స్పాట్ లో భాస్కర్ రాజు తో పాటు , వెస్ట్ గోదావరి కి చెందిన మద్దాల శ్రీనివాసరావు ను పట్టుకున్నారు. ఇద్దరిని విచారించారు. మూడు కోట్ల విలువైనవని చెబుతున్న బ్లాక్ ఫేక్ కరెన్సీ, మూడు సెల్ ఫోన్లు, ఓ కార్, 50వేల నగదు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 489 ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు డీసీపీ సత్తిబాబు. అయితే బ్లాక్ కరెన్సీ ఇచ్చినా.. వాటిని అసలుగా మార్చేందుకు కడిగే లిక్విడ్ ను గన్నిరాజు ఇవ్వలేదని నిందితులు విచారణలో చెప్పినట్టు డీసీపీ అంటున్నారు.

**పైన నల్లగా కనిపిస్తున్నా.. దగ్గర నుంచి చూస్తే..!**

మూడు బ్యాగుల్లో పట్టుబడిన బ్లాక్ పేపర్ కట్టలన్నీ.. వెరిఫై చేశారు పోలీసులు. చూసేందుకు నల్లగా అనిపిస్తున్నా.. కాస్త దగ్గర నుంచి చూస్తే ఆ నల్లటి కోటింగు వెనుక 500 రూపాయల కరెన్సీ నోటులానే కనిపిస్తోందని అంటున్నారు డిసిపి. కరెన్సీ నోట్పై ముద్రించే చిహ్నాలు, అక్షరాలు, గుర్తులు అన్ని ఉన్నాయని అంటున్నారు. ఇంతలా బ్లాక్ పేపర్ కరెన్సీ తయారు చేయాలంటే.. కచ్చితంగా టెక్నాలజీ మిషనరీ అవసరం ఉంటుందని.. దాని వెనుక చాలా మంది ముఠాయే పని చేస్తున్నట్టు అనుమనిస్తున్నామని అంటున్నారు.

**పరారీలో గన్నిరాజు.. మరి ఆ నోట్ల వెనుక..?!**

ప్రధాన నిందితుడు గని రాజు పరారిలో ఉన్నాడు. అతని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఈ ముఠా వెనక ఎవరున్నారున్నారన్నది ఇంకా విచారణ చేయాల్సి ఉంది అని అంటున్నారు పోలీసులు. అయితే.. మరి పోలీసులకు పట్టుబడిన భాస్కర రాజుకు అంత మొత్తంలో డబ్బులు ఎందుకు అవసర మాయ్యాయి. గన్ని రాజుకు చెల్లించిన 30లక్షలు భాస్కర రాజుకు ఎక్కడ నుంచి వచ్చాయి.. 3కోట్లు తీసికొచ్చి భాస్కరరాజు ఏం చేయాలనుకున్నాడు.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు ప్లాన్ ఏంటి.. ఇప్పటికే ఎక్కడైనా ఇటువంటి నోట్లను మార్చారా.. అన్న అనుమానాలున్నాయి. దీని వెనుక పెద్ద ముఠాయే పని చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు. ఇటువంటి నోట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న డిసిపి గన్ని రాజు పట్టుబడిన తరువాత మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని అంటున్నారు . ఇప్పటికే అరెస్టైన నిందితులను కస్టడీకి తీసుకొని విచారించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు ప్రధానం



**టీ మీడియా, ఫిబ్రవరి 21,వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా జిల్లా స్థాయి ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఎగ్జిబిషన్ ( ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఎక్సిబిషన్ - వ్యర్థాల నుండి ఉత్తమమైనది) ప్రదర్శన బహుమతుల ప్రధానోత్సవం తేదీ 21 బుధవారం ఉదయం 9 గంటలకు జెడ్ పి హెచ్ ఎస్ ( బాలికల ) పాఠశాల వనపర్తి థీమ్ ( అంశం ) : ఎనీ అన్ యూస్డ్ ప్రోడక్ట్ కెన్ బి టర్న్ ఇంటు ఆల్టర్నేటివ్ ఫామ్ ఆఫ్ ఆర్ట్ ( ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ) ఏదైనా ఉపయోగించని పదార్థం /వస్తువుని ఆకర్షణీయమైన కళా రూపంగా మార్చవచ్చు. భారత పర్యావరణ అడవులు శీతోష్ణస్థితి మార్పులు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం చొరవతో తెలంగాణ స్టేట్ నేషనల్ గ్రీన్ కార్ప్స్, డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పాఠశాల విద్యాశాఖ సహకారముతో నిర్వహించబడుతున్న జిల్లా స్థాయి ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వ్యర్థాల నుండి ఉత్తమమైనది ) ప్రదర్శన లో పాల్గొనవలసినదిగా జిల్లాలోని ఎంపికచేయబడ్డ ఉన్నత, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల, కేజీబీవీ యాజమాన్యాల విద్యార్థులు గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ డిసిఇబి సెక్రెటరీ శ్రీ చంద్రశేఖర్, ఎన్జిసి స్టేట్ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ ,జిల్లా సైన్స్ అధికారి శ్రీ శ్రీనివాసులు , ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ ఐ.సుదర్శన్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎగ్జిబిషన్ తిలకించడానికి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విచ్చేసి విద్యార్థులు రూపకల్పన చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులు ఎంతో సృజనాత్మకంగా, వైవిధ్య భరితంగా ద బెస్ట్ అవుట్ అఫ్ బెస్ట్ ప్రాజెక్టుకులను రూపకల్పన చేశారని అందుగ్గాను ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రాజెక్టుల రూపకల్పనే కాకుండా నిత్యజీవితంలో పర్యావరణ స్పృహతో మెలగాలనివిద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ నిర్వహణ పట్ల ఎన్జిసి విద్యార్థులను,జిల్లా ఏంజిసి టీమును అభినందించారు. ద బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ అనే ఎగ్జిబిషన్లో ఈ క్రింది ప్రాజెక్టుల అంశాలలో విద్యార్థులు వారి సృజనాత్మకత తో కూడిన ఎగ్జిబిట్స్ ను రూపకల్పన చేశారు. వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి, వ్యర్థాల నుండి ఉత్తమ అలంకరణ సామాగ్రి, వ్యర్థాలతో మొక్కల సంరక్షణ, పర్యావరణ జీవశైథిల్య కుండలు, వ్యర్థాల నుండి ఇస్రో చంద్రయన్ 3 లాంచింగ్ నమూనా, నిత్య జీవితంలో ఫోర్ ఆర్స్ రెడ్యూస్ , రీయూస్ , రీసైకిల్ , రికవర్ ) అనువర్తనాలు, వ్యర్థ పదార్థాలతో అధిక దిగుబడిని ఇచ్చి మిశ్రమ పంటలు, వ్యర్థాలతో అర్థవంతమైన ఉపకరణాలు, వేస్ట్ కార్డు బోర్డు మరియు ప్లాస్టిక్ బాటిల్స్ తో అలంకరణ సామాగ్రి, జనపనార గోన సంచి తో పేదవాడి ఫ్రిడ్జ్ తయారీ, వ్యర్థ పదార్థాలతో ఇంటి అలంకరణ సామాగ్రి తయారీ, వ్యర్థ ప్లాస్టిక్ బాటిల్స్ తో పండ్లను తెంపు యంత్రం తయారీ,వ్యర్థాలతో ఆకర్షణీయమైన కళాఖండాల తయారీ, డిజైన్ విత్ వేస్ట్ పేపర్స్ మొదలైన జిల్లాలోని వివిధ విద్యార్థులురూపకల్పన చేయడం జరిగింది.కార్యక్రమం తదనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విజేతలైన విద్యార్థులకు క్యాష్ అవార్డ్, మెమొంటో సర్టిఫికెట్లతో బహుమతులను ప్రధానం చేశారు. నగదు బహుమతి : 1. మొదటి విజేత :%=౦ 3000/- వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి - తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ పెబ్బేర్ 2.రెండవ నగదు బహుమతి 2000/- వేస్ట్ టు బెస్ట్ మెటీరియల్ ( వ్యర్థాల నుండి ఉత్తమ అలంకరణ సామాగ్రి తయారీ ) జెడ్పిహెచ్ఎస్ బాలికలు వనపర్తి. 3. మూడవ విజేత 1000/- వ్యర్థాలతో మొక్కల సంరక్షణ జడ్పిహెచ్ఎస్ జగత్ పల్లి. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా జిల్లా ఎన్ జి సి జిల్లా కోఆర్డినేటర్ ఐ. సుదర్శన్ రావు వ్యవహరించారు.

## బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**టీ మీడియా, పిబ్రవరి 21, కరీంనగర్ :** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్లోని ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. బుధవారం ఉదయం ఘటన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో బట్టలు, నిత్యావసర వస్తువులు, సర్టిఫికెట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని తెలిపారు. వీరికి తాత్కాలికంగా భోజన వసతి, నివాసం ఉండేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ తరపున కూడా వారికి సామగ్రి అందిస్తామని చెప్పారు. కొద్ది రోజుల్లో వారికి శాశ్వతంగా కూడా గృహ వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. రాజీవ్ స్వగృహతో పాటు వేరే చోట వారు నివాసం ఉండేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసు, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.



## వేతన బకాయిలు ఇప్పించి రెగ్యులర్ చేయాలి

**- మంత్రి జూపల్లికి ఔట్సోర్సింగ్ ఉద్యోగి వినతి**

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :** తన ఆర్థిక ఇబ్బందులను గమనించి పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు ఇప్పించాలని అదేవిధంగా తనను రెగ్యులర్ చేయాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఉప్పరి పోతులపల్లి వెంకటస్వామి బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి తన గోడు వెల్లబోసుకున్నారు. పశు సంవర్ధక శాఖలో తనకు రావలసిన 13 సంవత్సరాల 7 నెలల వేతన బకాయిలు ఇప్పించాలని కోరారు. కొల్లాపూర్ పశువైద్య శాఖలో 1992లో పెద్ద కొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామీణ పశు వైద్యశాలలో ఎన్నన్ బెట్ల గ్రామీణ పశు వైద్యశాలలో అటెండర్ గా 1995 నుండి 2004 వరకు 13 సంవత్సరాల 7 నెలలు ప్రాథమికపై పశు వైద్య కేంద్రం నార్లాపూర్ లో పని చేసినట్లు ఆయన మంత్రి జూపల్లికి వివరించారు తన ఆర్థిక ఇబ్బందులను గమనించి తనకు రావలసిన వేతన బకాయిలను చెల్లించి అదేవిధంగా తన ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయించి కుటుంబానికి ఆసరాగా నిలబడలని కోరారు.

## ఉద్యోగాల క్రమబద్ధీకరణకై ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ సిబ్బంది



**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో కొత్తగా చేరిన 22 మంది మున్సిపల్ సిబ్బందికి 8 నెలలుగా జీతాలు ఇవ్వకుండా అధికారులు ముప్పతిప్పలు పెడుతున్నారని మునిసిపల్ ఉద్యోగులు మంగళవారం క్యాంప్ ఆఫీస్లో ఎమ్మెల్యే తూడి మెగారెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది ఎమ్మెల్యే కి వివరిస్తూ 8 నెలలుగా అధికారులు తమతో పని చేయించుకుని జీతాలు ఇవ్వడం లేదని వారు వాపోయారు.జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబ పోషణకు డబ్బులు లేక నరకయాతన అనుభవిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని తమ జీతాలు ఇప్పించి తమను అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి భద్రతను ఇవ్వాలని ఎమ్మెల్యే మెగారెడ్డిని వారు కోరారు.

## చింతల ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి

**- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో చింతల ఆంజనేయ స్వామిని నిరంజన్ రెడ్డి దర్శనం చేసుకొన్నారు. అనంతరం శివస్వాముల ఆహ్వానం మేరకు శివద్దీక్షాపరులను కలుసుకొని ప్రతి ఏటా స్వాములకు సహకారం అందించామని ఇదేవిధంగా రాబోవు రోజులలో శివస్వాములు దీక్ష,యాత్ర దిగ్విజయంగా కొనసాగడానికి నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి ధర్మయ్య నిరంజన్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. నిరంజన్ రెడ్డితో పాటు మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, శివస్వాములు బాలు, మురళి, శాంతి, బంగాలే.రఘు,పుష్పక మోహన్,మన్నెం,రాజు,శంకర్,తోట.శ్రీను ఉన్నారు.


## విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని అలవర్చుకోవాలి

**- ఎం ఈ ఓ రామారావు**



**టి మీడియా, ఫిబ్రవరి 21, అచ్చంపేట :** విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి అలవరుచుకోవాలని మండల విద్యాధికారి రామారావు సూచించారు. ఫిబ్రవరి 28.న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ ఆదేశానుసారంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రామారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైన్స్ ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సమాజాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉన్నదని, సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలాలని వారు విద్యార్థులకు సూచించారు , మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 23న పాల్గొనవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ సైన్స్ ఉపాధ్యాయులు స్వామీలాల్, శంకర్ , సరస్వతి, షాహిని భేగం పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ కి సన్మానం



**టి మీడియా, ఫిబ్రవరి 21, ఉప్పునుంతల:** మండల రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన తబితా రాణి బదిలీపై అచ్చంపేట ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కాగా, ఆమె స్థానంలో అమ్రాబాద్ మండల ఎమ్మార్వో గా పని చేసిన శ్రీకాంత్ బదిలీపై బుధవారం ఉప్పునుంతల మండల తహసీల్దార్ గా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోకి రెవెన్యూ కార్యాలయం సిబ్బంది శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సరస్వతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత, జూనియర్ అసిస్టెంట్లు అబ్రహార్,శంకర్, ఆదిత్య, రమణమ్మ, స్వప్న, సిరియాల, ధరణి ఆపరేటర్ ఈశ్వర్, లాలు, శ్రీను, సతీష్, జహీర్ లు పాల్గొన్నారు.

## చెట్టును డికోన్న కారు

**-ఎస్ ఐ తో సహా ముగ్గు రు మృతి**



**టి మీడియా, ఫిబ్రవరి 21,అడ్డాకుల:** చెట్టును కారు ఢీ కొనడంతో ఎస్సై సహా ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతులు నంద్యాల జిల్లా ప్యాపిలి ఎస్సై వెంకటరమణ(57), ఆయన అల్లుడు పవన్ సాయి (25), డ్రైవర్ చంద్ర (23)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ఎస్సై కుమార్తె అనూషను మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**పెళ్లైన వారం రోజులకే**

హైదరాబాద్‌కు చెందిన పవన్ సాయితో అనుష వివాహం ఫిబ్రవరి 15న అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పవన్ సాయి నివాసంలో విందుకు హాజరై అనంతపురం వెళ్తుండగా బుధవారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పెళ్లయిన వారం రోజులకే పవన్‌సాయి, అతని మామ వెంకటరమణ మృతి చెందడం, అనూష తీవ్రంగా గాయపడటంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది.